ఆయిల్‌పామ్, బిందు సేద్యం రాయితీలు విడుదల

ఖమ్మం వ్యవసాయం, జూన్ 19: జిల్లాలోని తఆయిల్‌పామ్, బిందు సేద్యం రైతులకు 2022-23 సంవత్సరానికి సంబంధించిన రాయితీలు విడుదలైనట్లు జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల అధికారి బీవీ రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయిల్‌పామ్ తోటలకు గాను 10,561 ఎకరాలకు గాను రూ.3.72 కోట్లు, బిందు సేద్యం పరికరాలకు సంబంధించి 159 మంది రైతులకు గాను 725 ఎకరాలకు రూ.45.95 లక్షలు విడుదలైనట్లు వివరించారు. ఈ రాయితీ నగదు మరో రెండు, మూడు రోజుల్లో సంబంధిత రైతుల ఖాతాల్లో జమ అవుతాయని చెప్పారు.

భూ పరిహార చెల్లింపుల్లో అక్రమాలపై ఫిర్యాదు

తిరుమలాయపాలెం, జూన్ 19: మండలంలోని బీరోలులో సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్ తవ్వకానికి భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లింపుల్లో అక్రమాలు జరిగినట్లు గ్రామస్తులు బుధవారం విజిలెన్స్ డీజీకి ఫిర్యాదు చేశారు. కెనాల్ తవ్వకానికి 100 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించగా వాటిల్లో అక్రమాలు జరినట్లు వివరించారు. బీరోలులో ఓ రైతు కుటుంబానికి ఒక వ్యవసాయ బావి, బోరు ఉండగా ముగ్గురు పేరున మూడు బావులు, బోర్లు ఉన్నట్లు నష్టపరిహారం పొందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి అక్రమాలను వెలికితీయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కే.రామిరెడ్డి, జి. నవీన్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సతుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సురుగు శ్రీనివాసరావు,** S/o : **సత్యనారాయణ, వయస్సు :** 38 సం॥లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం :** ఇ.నెం. 1-8, రఘునాథగూడెం గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్టారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిష్టారు వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, రఘునాథగూడెం గ్రామ పంచాయితీ, రఘునాథగూడెం రెవిన్యూ రికార్డు దాఖలా విస్తీర్ణం. 277-77 చ॥గ॥లకు సమానమగు 232.21 చ॥మీ॥ నివేశన స్థలము మరియు సదరు స్థలములో 1-8 (Asst.No. 8) ఇంటి నెంబరు గల రేకుల ఇల్లు వైశాల్యం. 128-00 చ॥అ॥ మరియు ఇందు గల విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా, **డాక్యుమెంట్ నెం.654/2024** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** నా స్వంత స్థలము, **పడమర :** నల్లగొర్ల సీతారాములు గారి ఇల్లు, **ఉత్తరం :** నా స్వంత స్థలము, **దక్షిణం :** ఆర్ & బి రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సతుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **శీలం కృష్ణారెడ్డి,** S/o : **వెంకటరెడ్డి, వయస్సు :** 48 సం॥లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం :** రఘునాథగూడెం గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్టారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిష్టారు వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం రఘునాథగూడెం గ్రామ పంచాయితీ, చండ్రుపట్ల గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 232/లా/ఆ/3 (నాలా ప్రకారం సర్వే నెం. 232/లా/ఆ/2) మింజామలె విస్తీర్ణం. 363.33 చ॥గ॥లకు సమానమగు 303.74 చ॥మీ॥ నివేశన స్థలము నందు 1-147 (Asst.No. 147) ఇంటి నెంబరు గల ఆర్.సి.సి. బిల్డింగ్ వైశాల్యం. 120-00 చ॥అ॥ మరియు ఇందు గల విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా, **డాక్యుమెంట్ నెం. 807/2024** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** నా స్వంత స్థలము, **పడమర :** ఆర్ & బి రోడ్డు, **ఉత్తరం :** పానుగంటి లక్ష్మయ్య గారి ఇల్లు, **దక్షిణం :** నల్లగొర్ల చందర్ రావు గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సతుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నందిగామ పుష్పావతి,** W/o : **కొండాచారి, వయస్సు :** 47 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** రామానుజవరం గ్రామం, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్టారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిష్టారు వారి ఆఫీసు పరిధిలోని తల్లాడ మండలం, రామానుజవరం గ్రామపంచాయితీ, రామానుజవరం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 115/1/2ఆ దాఖలా య.0.-02 కుంటల మింజామలె విస్తీర్ణం. 205-33 చ॥గ॥లకు సమానమగు 172.47 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 457/2020** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** బొగ్గుల కృష్ణారెడ్డి గారి ఇల్లు, **పడమర :** గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** బొగ్గుల కృష్ణారెడ్డి గారి స్థలము, **దక్షిణం :** రామానుజవరం టు పినపాక పోవు రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సతుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **యనమల సత్యవాణి,** W/o : **నాగేష్, వయస్సు :** 30 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. ప్లాటు నెం. 999, న్యూరాజీవ్ నగర్, అజీతసింగ్ నగర్, 3వ లైన్, వాటర్ ట్యాంకు ఎదురుగా, విజయవాడ, ఎన్‌టీఆర్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిష్టారు మరియు కూసుమంచి సబ్ రిజిష్టారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి రెవిన్యూ మండలము, నేలకొండపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని, నేలకొండపల్లి గ్రామము నందు గల ఇ.నెం. 7-49/1 (Assessment No. 3004)గా గల శిథిలావస్థలో గల గృహమును పూర్తిగా తొలగించగా ఏర్పడిన ఖాళీ స్థల విస్తీర్ణం. 305-77 చ॥గ॥లు = 255-66 చ॥మీ॥లు, **డాక్యుమెంట్ నెం. 5435/2023** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర :** గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** సి.హెచ్. జానారెడ్డి గారి గృహము, **దక్షిణం :** జి.వెంకటేశ్వర్ రావు గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-3** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **యనమల సత్యవాణి,** W/o : **నాగేష్, వయస్సు :** 30 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. ప్లాటు నెం. 999, న్యూరాజీవ్ నగర్, అజీతసింగ్ నగర్, 3వ లైన్, వాటర్ ట్యాంకు ఎదురుగా, విజయవాడ, ఎన్‌టీఆర్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిష్టారు మరియు కూసుమంచి సబ్ రిజిష్టారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి రెవిన్యూ మండలము, నేలకొండపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని, నేలకొండపల్లి గ్రామకంఠం నందు గల Assessment No. 3111, ఇ.నెం. 12-193/3గల స్థల విస్తీర్ణం. 140-00 చ॥గ॥ = 117-05 చ॥మీ॥లలో నిర్మించబడిన A.C. Sheet Roof (Including Toilets)ఇంటి నిర్మాణ వైశాల్యం. 491-00 చ॥అ॥ గృహము అందుగల విద్యుత్ ఫిట్టింగ్స్ మరియు సమస్త ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 2343/2024,** గల స్థిరాస్తి హద్దులు : **తూర్పు :** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర :** యం.వెంకన్న గారి ఇల్లు, **ఉత్తరం :** కె.నాగేశ్వరరావు గారి ఇల్లు, **దక్షిణము :** కె.ఉమ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కైలాసపు నవీన్,** S/o : **గోపి, వయస్సు :** 25 సం॥లు, **వృత్తి :** వ్యవసాయము, **నివాసం :** ఇ.నెం. 12-193/3, నేలకొండపల్లి గ్రామం, మరియు నేలకొండపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోగల నేలకొండపల్లి మండలం, నేలకొండపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని నేలకొండపల్లి గ్రామకంఠం నందు గల Assessment No. 3111, ఇ.నెం. 12-193/3గల స్థల విస్తీర్ణం. 140-00 చ॥గ॥ = 117-05 చ॥మీ॥లలో నిర్మించబడిన A.C. Sheet Roof (Including Toilets)ఇంటి నిర్మాణ వైశాల్యం. 491-00 చ॥అ॥ గృహము అందుగల విద్యుత్ ఫిట్టింగ్స్ మరియు సమస్త ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 2343/2024,** గల స్థిరాస్తి హద్దులు : **తూర్పు :** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర :** యం.వెంకన్న గారి ఇల్లు, **ఉత్తరం :** కె.నాగేశ్వరరావు గారి ఇల్లు, **దక్షిణము :** కె.ఉమ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వైరాటౌన్, జూన్ 19 : సమాజంలో ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పలువురు వక్తలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఆదూరి మణి అధ్యక్షతన జరిగిన మానవహక్కుల సదస్సులో పలువురు వక్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు దాస్ మాట్లాడుతూ.. ప్రతి మనిషి రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ.. బాల్య వివాహాలను అరికట్టాలని, విద్యాహక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం శ్యామ్‌కుమార్, ఎనుమల రుక్మిణి, ఆదూరి మణి, ఇనపనూరి మహేంద్రనాథ్, గంజాయి కుమారి, కువ్వారపు విజయరావు, చిల్లి ముంతల వెంకటేశ్వర్లు, ఆదూరి ఆనందం పాల్గొన్నారు.

శ్మశానవాటికలో బోరుకు మరమ్మతులు

తిరుమలాయపాలెం, జూన్ 19: మండలంలోని పిండిప్రోలు దళిత శ్మశానవాటికలో ఉన్న బోరుకు బుధవారం పంచాయతీ ఆధ్వర్యంలో మరమ్మతులు పూర్తి చేశారు. శ్మశానవాటికలో ఉన్న ఒక్కబోరు మరమ్మతులకు గురికావడంతో అంతిమ సంస్కారాలు నిర్వహించే సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు పంచాయతీ కార్యదర్శి అజ్మీర బాలాజీ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది బోరుకు మరమ్మతులు నిర్వహించి నీటి సరఫరాను పునరుద్ధరించారు.

నులి పురుగుల నిర్మూలన ర్యాలీ

ఎర్రుపాలెం, జూన్ 19: మండలంలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జరుగనున్న నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ర్యాలీ నిర్వహించారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో దంత వైద్యురాలు డాక్టర్ శశిపూర్ణ, డాక్టర్ వెంకట్‌లాల్, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ ప్రేమ్‌కుమార్, సీహెచ్‌వో కాంతమ్మ, పీహెచ్‌ఎన్ రాణి, హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటాపురంలో అక్షరాభ్యాసం

ఎర్రుపాలెం, జూన్ 19: మండల పరిధిలోని వెంకటాపురం ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. రాజుపాలెం సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, రాజుపాలెం ఎంపీటీసీ దోమందల సామ్యూల్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చెరుకుమల్లి నిర్మల, నాయకులు కర్నాటి సుధాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వీరయ్యచౌదరి, ఉపాధ్యాయులు, రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

వజ్రాల రామిరెడ్డి సప్తమ వర్ధంతి

ఎర్రుపాలెం, జూన్ 19: మండల పరిధిలోని జమలాపురం బాలాజీ భవన్ ప్రాంగణంలో స్వర్గీయ వజ్రాల వీరారెడ్డి సప్తమ వర్ధంతి బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలు వేసి నివాళి అర్పించారు. వజ్రాల వెంకటనాగిరెడ్డి, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, దండెం సత్యనారాయణరెడ్డి, కర్నాటి శ్రీనివాసరెడ్డి, శీలం మురళీధర్‌రెడ్డి, యరమల శ్రీనివాసరెడ్డి, చీదిరాల భరత్‌రెడ్డి, అల్లు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అరుంధతీరాయ్ ప్రాసిక్యూషన్‌ను నిలిపివేయాలి'

ఖమ్మం, జూన్ 19: ప్రముఖ రచయిత్రి అరుంధతీరాయ్‌తోపాటు మరికొందరు ప్రముఖ రచయితలు, మేధావులపై ఉపా చట్టాన్ని ప్రయోగించడాన్ని, ఆ పేరుతో వారిని ప్రాసిక్యూషన్ చేయడాన్ని నిలిపివేయాలని పీడీఎస్‌యూ, పీవైఎస్, పీవోడబ్ల్యూ నేతలు వీ.వెంకటేశ్, ఎన్‌వీ రాకేశ్, గోకినపల్లి లలిత డిమాండ్ చేశారు. హక్కుల ఉద్యమకారులపై ఉపా చట్టాలను ప్రయోగించడాన్ని నిరసిస్తూ ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మంలో బుధవారం వారు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. గట్టయ్యసెంటర్‌లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఖమ్మం పెద్దాసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ఖమ్మం సిటీ, జూన్ 19: జిల్లాలో పాలనా బాధ్యతలు చేపట్టి రెండు రోజులే అవుతోంది. వచ్చీ రాగానే నిరుపేదల ఆరోగ్యంపై దృష్టి సారించారు. ఇంకేముంది.. నేరుగా ఖమ్మం పెద్దాసుపత్రికి వెళ్లారు. రోగులను ఆప్యాయంగా పలుకరించారు. వైద్యులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన ఖమ్మంలో బుధవారం చోటుచేసుకుంది. ఇటీవల ఖమ్మం నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ముజమ్మిల్ ఖాన్.. జిల్లా సార్వజనీన ఆసుపత్రిని బుధవారం సందర్శించారు. సాధారణ, శస్త్ర చికిత్స విభాగాలు, ప్రసూతి వార్డులను పరిశీలించారు. నేరుగా రోగుల వద్దకే వెళ్లారు. వైద్యులు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్య సేవలు, వసతుల గురించి రోగుల సహాయకులను అడిగి తెలుసుకున్నారు. పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, ఆర్ఎంవోలు డాక్టర్ అమర్‌సింగ్, డాక్టర్ రాంబాబు, పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఖమ్మం పెద్దాసుపత్రిలో రోగులు, సహాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..

వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించాలని వినతి

మామిళ్లగూడెం, జూన్ 19: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల వసతిగృహాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం జిల్లా కమిటీ బాధ్యులు కోరారు. ఈ మేరకు ఖమ్మంలోని ఆయా శాఖల జిల్లా అధికారులు కస్తాల సత్యనారాయణ, గుడికందుల.జ్యోతిలను బుధవారం కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వసతిగృహాల్లో మరమ్మతులు, పారిశుధ్య పనుల కోసం ప్రత్యేక నిధులు సమకూర్చాలని కోరారు. ఫోరం బాధ్యులు కోటపాటి రుక్మారావు, ఎన్.నాగేశ్వరరావు, ఎం.వీరయ్య, కే.తిరుపతిరావు, ఎన్.విజయ తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందిస్తున్న వార్డెన్లు

గంజాయి తాగుతున్న ముగ్గురు అరెస్టు

మామిళ్లగూడెం, జూన్ 19: ప్రభుత్వ నిషేధిత గంజాయిని తాగుతున్న ముగ్గురు నిందితులను ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకున్న ఘటన ఖమ్మంలో బుధవారం చోటుచేసుకుంది. ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్-1 సీఐ బీ.కృష్ణ కథనం ప్రకారం.. బుధవారం ఉదయం 9:30 గంటల సమయంలో ఖమ్మం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్-1 పరిధిలో వైరారోడ్‌లోని ఎస్ఆర్ గార్డెన్స్ పరిసరాల్లో సాగర్ కాలువ కట్టపై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కన్పించారు. ఎక్సైజ్ సిబ్బంది వారిని పరిశీలించి వారు గంజాయి తాగుతున్నట్లుగా గుర్తించారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద 320 గ్రాముల ఎండు గంజాయి ఉంది. దీంతో దానిని సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని విచారించగా వారు.. తల్లాడకు తమ్మిశెట్టి నాగబాబు, పుట్టా సత్యనారాయణ; గుండ్లగూడెం, అనంతారం గ్రామాలకు చెందిన మాలోత్ లోకేష్‌నాయక్‌లుగా తెలింది. వెంటనే ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం వారిని అరెస్టు చేసి రిమాండ్ కోసం ఖమ్మం కోర్టుకు తరలించారు. ఎస్ఐలు ఎస్.జయశ్రీ, కే.సాయిబాబా, సిబ్బంది రామారావు, శశికాంత్, రమేశ్, నాగేశ్వరరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ అధికారులు

ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం..

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, జూన్ 19 : ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామని, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, కొత్త పింఛన్లు అమలు చేసి తీరుతామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి, పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని జీళ్లచెరువు, కేశ్వాపురం, ధర్మాతండా, కిష్టాపురం, పోచారం, నర్సింహులగూడెం, ఎర్రగడ్డతండా, కొత్తూరు, సంధ్యాతండా, లాల్‌సింగ్‌తండా, గైగోళ్లపల్లి, చౌటపల్లి, బోడియాతండాల్లో బుధవారం పర్యటించిన ఆయన ప్రజా సమస్యలను తెలుసుకొని సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. పాలేరు ప్రజలు ఇచ్చిన అవకాశంతో నేడు మంత్రిగా పదవిలో ఉన్నానని, వారి అభీష్టం మేరకు పనిచేస్తానని, మూడేళ్లలో పాలేరులో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే విధంగా కార్యాచరణ ఉంటుందన్నారు. సమావేశాలు జరుగుతున్న సమయాల్లో ప్రజలు చెప్పే సమస్యలను నోట్ చేసుకొని వాటి పరిష్కారం దిశగా తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. సమస్యలన్నీ ఒకేసారి తీర్చలేక పోవచ్చు.. కానీ.. క్రమంగా అన్నీ తీర్చుతామన్నారు. రెవెన్యూ, విద్యుత్ సమస్యలు ఎక్కువగా రావడంతో వాటిని ఆర్డీవో గణేశ్, తహసీల్దార్ సురేశ్‌కుమార్, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వరరావు, ఏడీఈ కోక్యానాయక్, ఏఈ గ్రేసీ సుజన్‌లకు తెలియజేశారు. అనంతరం పాలేరులో జరిగిన సమావేశంలో కూసుమంచి మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి చెక్కులను మంత్రి పొంగులేటి పంపిణీ చేశారు. కిష్టాపురంలో పార్టీ జెండాను ఎగురవేశారు. జీళ్లచెరువులో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఏసీపీ తిరుపతిరెడ్డి, ఈతలు మంగల పుడి వెంకటేశ్వర్లు, పుష్పలత, పార్టీ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, నాయకులు సుడిగాలి కిషన్‌రావు, రవికుమార్, గోపాల్‌రావు, బాలకృష్ణారెడ్డి, రాంరెడ్డి, వెంకటరెడ్డి, హఫీజుద్దీన్, కేశవరెడ్డి, రాంకుమార్, మల్సూరు, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.